
ప్రజాశక్తి
మంగళవారం 2 జులై 2024 5
పార్వతీపురం మన్యం



తొలి రోజు 90.91 శాతం పింఛన్ల పంపిణీ

పార్వతీపురంరూరల్

ఎన్‌టిఆర్ భరోసా సామాజిక భద్రత పింఛను పథకం ద్వారా పెంచిన పింఛన్లను తొలిరోజు 90.91 శాతం పంపిణీ చేసారు. జిల్లాలో 1,44,518 మందికి గాను 1,31,384 మందికి రూ.87.97 కోట్లను పింఛన్లుగా పంపిణీ చేశారు. జిల్లాలో పెన్షన్లు పంపిణీ పూర్తిచేయాలని మండల అభివృద్ధి అధికారులను, క్షేత్రస్థాయిలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ ఆదేశించారు. పింఛన్ల పంపిణీ సమయంలో సిబ్బందికి మినహాయింపు ఇవ్వకుండా సిబ్బందిని అందర్నీ వినియోగించి ఒకటవ తేదీన శత శాతం పంపిణీ జరిగే విధంగాను, ఎక్కడా సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

ప్రజాశక్తి - సాలూరు

పేదల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. సోమవారం పట్టణంలోని గొల్లవీధి, మండలంలోని కందులపదం, పాచిపెంట మండలం మంచాడవలస, మక్కువ మండలం కవిరిపల్లిలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొని లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో రూ.200 పెన్షను రూ.2వేలకు పెంచారని, ప్రస్తుతం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు ఒకే విడతలో వేయి రూపాయలు పెంచి మొత్తం రూ.7వేలు డబ్బును ఈనెల పెన్షనుతో కలిపి ఉదయం 6 గంటలకే మీ ఇంటికి వచ్చిన అందించామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్‌పి భంజ్‌దేవ్, మూడు మండలాల టిడిపి అధ్యక్షులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం టౌన్ : పట్టణంలోని 9,16,25,30 వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె .శ్రీనివాస్, టిడిపి సీనియర్ నాయకులు బార్నాల సీతారాం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ, జనసేన, బిజెపి, టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జియ్యమ్మవలస :మండలంలో లబ్ధిదారులకు ఎంపిపి బొంగు సురేష్ ఆధ్వర్యాన పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, మాజీ వైస్ ఎంపిపి మజ్జి చంద్రమౌళి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

కొమరాడ : మండలంలోని విక్రమపురంలో టిడిపి అరకు పార్లమెంటరీ రైతు అధ్యక్షులు దేవకోటి వెంకట నాయుడు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అలాగే గంగిరేగువలసలో ఎంపిటిసి సభ్యులు వెంకటనాయుడు ఆధ్వర్యంలోనూ ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పడాల హరి ప్రసాద్, డొంకాడ హరి, ఎలగల రవికుమార్, మరిచర్ల సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు,

సర్వర్ పనిచేయక అంతరాయం

మండల కేంద్రమైన వీరఘట్టంలో సర్వర్ పనిచేయకపోవడంతో పింఛనుదారులు అవస్థలుపడ్డారు. ఈ మేరకు మండల కేంద్రంలోని దళితువాడలో ఉదయము 5గంటకే సచివాలయ సిబ్బంది గ్రామంలోని వీధిలోకి వచ్చినప్పటికీ పింఛను పంపిణీ జరగకపోవడంతో ఒంటిగంట వరకు అవస్థలు పడ్డారు. మండలంలోని 99 54 అన్ని రకాల పెంచినదారులకు పింఛను పంపిణీ చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు 9035 మందికి పింఛన్ పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ ఎంవిబి సుబ్రహ్మణ్యం తెలిపారు.



సాలూరు పట్టణంలో పింఛన్లు అందజేస్తున్న మంత్రి జి.సంధ్యారాణి

పింఛన్ల పంపిణీని పర్యవేక్షించిన కలెక్టర్

పార్వతీపురంటౌన్ : ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పర్యవేక్షించారు. పంపిణీ కార్యక్రమం సక్రమంగా జరిగేలా క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటిస్తూ పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా కొత్తవలస గ్రామ సచివాలయం, గరుగుబెల్లి మండలం సంతోష పురంలో పింఛన్ల పంపిణీని కలెక్టర్ పరిశీలించారు. పెన్షన్ల స్లిప్పులు అందజేస్తున్నదీ లేనిదీ అడిగి తెలుసుకున్నారు. గ్రామ, వార్డు సచివాలయం సిబ్బంది శతశాతం పింఛన్ల పంపిణీ సాయంత్రానికి జరగాలని ఆదేశించారు.

బిజెపి మండల అధ్యక్షులు ద్వారపూడి సురేష్, విఆర్‌ఓ పైడితల్లి పంచాయతీ కార్యదర్శి శివుని నాయుడు తదితరులు ఉన్నారు.

సీతానగరం: మండలంలోని సీతానగరం, బూర్జ గ్రామాల్లో లబ్ధిదారులు ఎమ్మెల్యే విజయచంద్ర పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె.ఈశ్వరరావు డిఆర్‌డిఎ పిడి వై.సత్యంనాయుడు, సర్పంచ్ దాసు, టిడిపి మండల నాయకులు పంట సత్యనారాయణ, రౌతు వేణుగోపాలనాయుడు, గ్రామ కమిటీ నాయకులు కె.బలరాం, మాజీ సర్పంచ్ కె.బలరాం, నీరస సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : మండల కేంద్రమైన గుమ్మలక్ష్మీపురంలో కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సొంటేన రాజేష్, ఎ. అనిల్, పంచాయతీ కార్యదర్శి కిషోర్ సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొండ : పట్టణంలోని గారమ్మకాలనీలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అందించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ మాజీ చైర్మన్ ప్రతినిధి పల్లా కొండలరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు గంటా సంతోష్ కుమార్, నగర పంచాయతీ కమీషనర్ ఎస్. సర్వేశ్వరరావు, జనసేన నాయకులు పొట్నూరు లక్ష్మణ రావు, ప్రశాంత్

పండగలా పింఛన్ల పంపిణీ

కుమార్, తదితరులు ఉన్నారు

వీరఘట్టం : స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్, పట్టణ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి సిహెచ్ ఉమామహేశ్వరరావు, పి నాగేశ్వరరావు, బి హరిబాబు, తదితరలు పాల్గొన్నారు.


కురుపాం : నియోజకవర్గ కేంద్రమైన కురుపాంలో గల మంతినివలసలో ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ ఎంపిడిఒ ఎస్.అప్పారావు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోలా రంజిత్ కుమార్, జి.వి.రమణమూర్తి, కర్రి శ్రీను,సుకేష్ చంద్ర పండ,రొబ్బ లోవరాజు, రమేష్, పంచాయతీ కార్యదర్శి కె.చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బలిజిపేట :మండల కేంద్రమైన బలిజిపేటలో స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బంకురు పోలినాయుడు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి గంటేడ స్వామి నాయుడు, జనసేన నాయకులు, కుమార్, పరుచూరి వెంకటరమణ, నారాయణపురం ఆదినారాయణ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.


సీతంపేట: మండలంలోని వలగెడ్డ గ్రామంలో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ చేతులు మీదుగా సోమవారం పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పాలకొండ నియోజకవర్గం ఇంచార్జి పడాల భూదేవి, హెచ్ ప్రసాద్, సర్పంచ్ ఆదిలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు సవర తోట ముఖలింగం, ఐటిడిపి కోఆర్డినేటర్ హిమరక పవన్, ఎంపిడిఒ గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్

పాలకొండ : పింఛన్ల పంపిణీలో అలసత్వం వహించిన ముగ్గురు కార్యదర్శులపై చర్యలు తీసుకున్నట్లు ఎంపిడిఒ ఎస్. రామకృష్ణ తెలిపారు. గోపాలపురంలో సర్పంచ్‌కు తెలియకుండా వేరే వ్యక్తులతో పింఛన్లు పంపిణీ చేయడంపై కార్యదర్శి సీతారాంపై, ఎమ్మెల్యే పంపిణీ కార్యక్రమానికి హాజరవుతారని తెలిసినప్పటికీ పనపకువలసలో ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం పట్ల కార్యదర్శి లక్ష్మయ్యపైన, అదే విధంగా అవళంగిలో కూడా సర్పంచ్ దృష్టిలో లేకుండా పింఛన్లు పంపిణీ చేయడం పట్ల కార్యదర్శి అనసూయ పట్ల షోకేజ్ నోటీసును ఎంపిడిఒ జారీ చేశారు.



కురుపాంలో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వరి



సీతానగరంలో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర



వీరఘట్టంలో వృద్ధురాలికి పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే జయకృష్ణ



కొరటాల సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు

ఉద్యమాలే కొరటాలకు ఘనమైన నివాళి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సుబ్బరావమ్మ

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

కార్మిక, కర్షక పోరాటాలు, ఉద్యమాలకు కొరటాల సత్యనారాయణ జీవిత చరిత్ర ఉద్యమాలకు స్ఫూర్తి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. సుబ్బారావమ్మ అన్నారు. కొరటాల సత్యనారాయణ 18వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో ఆయన చిత్రపటానికి సుబ్బరావమ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు పూలమాల వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా సుబ్బరావమ్మ మాట్లాడుతూ కొరటాల సత్యనారాయణ ఆంధ్ర కమ్యూనిస్ట్ ఉద్యమ నేతలలో ప్రముఖుడని, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా తన శైలిలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన స్ఫూర్తితో మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ నిర్బంధాలను లెక్క చేయకుండా రైతాంగం పెద్ద ఎత్తున చారిత్రాత్మక ఉద్యమం నిర్వహించిందని, దీంతో ప్రభుత్వం దిగిరాక తప్పలేదని తెలిపారు. వెనుకబడ్డ ప్రాంతాల సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని, లక్షలాది మంది కౌలురైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని పత్తి, మిరప, చెరుకు, పొగాకు వంటి వ్యాపార పంటలు పండించే రైతులు మార్కెట్ ఒడిదుడుకులకు తీవ్రంగా నష్టపోతున్నారని, మన్యం జిల్లాలో ధాన్యం రైతులు ప్రభుత్వం నుండి వందల కోట్ల రూపాయలు బకాయిలు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. శివ్వాంలో భూస్వాములు దళితులపై చేసిన దాడిని సిపిఎం తీవ్రంగా ఖండించి, దళితులకు అండగా, భూస్వాములకు ఎదురు నిలిచిందని, అటువంటి పోరాటాల స్ఫూర్తితో కొరటాలకు అర్పించే నిజమైన నివాళని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.మన్మధరావు, వి.ఇందిర, పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ, నాయకులు గంట జ్యోతి, పి.రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యకూ పరిష్కారం చూపాలి

కలెక్టర్ నిశాంత్‌కుమార్

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను అదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. కలెక్టర్‌తో పాటు ఐటిడిఎ పిఒ సి.విష్ణు చరణ్, జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, డిఆర్ఒ జి.కేశవనాయుడుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెన్షన్లు పంపిణీ వెంటనే పూర్తిచేయాలని ఎంపిడిఒలను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు తెలిపిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని కలెక్టర్ తెలిపారు. శానిటేషను, కాలువల్లో పూడికతీత పనులు సక్రమంగా చేపట్టాలన్నారు.

వర్షాలు పడి కాలువల్లో నీరు చేరడం వల్ల తాగునీరు కలుషితమయ్యేందుకు అవకాశం ఉందని, కావున మంచి నీటి పైపులు తనిఖీ చేసి ఎక్కడైనా లీకులుంటే పైపులు మార్చాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి రోజూ చేతులు శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టాలని, చేతులు ఎలా శుభ్రపరచుకోవాలో పిల్లలకు వివరించాలని తెలిపారు. అనంతరం ఫిర్యాదు దారుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 121 అర్జీలు అందాయి. కార్యక్రమంలో అన్నిశాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికను

స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

స్థానిక ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పోలీస్ కార్యాలయానికి వచ్చిన ప్రజలు నుంచి ఎస్పి విక్రాంత్ పాటిల్ ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖా ముఖి మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియపర్చి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో 11 ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు వారి సమస్యలు స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణీత గడువులోపు పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిసిఆర్‌బి ఎస్ఐ గోవిందరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పెత్తందార్లను అరెస్టు చేయాలి

3న బాధితులకు సిపిఎం నాయకులు పి.మధు పరామర్శ

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

గరుగుబిల్లి మండలం శివ్వాంలో దళితులపై దాడి చేసిన పెత్తందారులను వెంటనే అరెస్టు చేయాలని, దళితుల భూమిని వెంటనే వారికి ఇవ్వాలని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గసభ్యులు కె.సుబ్బరావమ్మ డిమాండ్ చేశారు. జూలై 3న సిపిఎం మాజీ ఎంపి పి.మధు బాధిత దళితులను పరామర్శిం చనున్నారని తెలిపారు. సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. శివ్వాంలో దళితుల భూములను పెత్తందారులు ఆక్రమించుకు నేందుకు అనేక ఏళ్లుగా ప్రయత్నిస్తున్నారన్నారు. దళితులపై దాడి చేసిన వారిని అట్రాసిటీ చట్టం ప్రకారం వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. 1970లో 14 దళిత కుటుంబా లకు సర్వే నెంబర్లు 20,21, 23 ,26, 29, 30లో 22. 80 సెంట్లకు డి- పట్టాలు మంజూరు చేసిందని, అప్పటి నుంచి దళితులు ఆ భూములను సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నా రని తెలిపారు. ఈ క్రమంలోనే శివ్వాంకు చెందిన బిసిలు సర్వేనెంబర్ 102లోని భూమికి కోర్టు ద్వారా ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చి ఆ ఇంజక్షన్ ఆర్డర్ ఈ దళితుల భూమిపై తెచ్చినట్లు అధికారులను నమ్మబలికి దళితులను ఆ భూములు సాగు చేయకుండా వెళ్లగొట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళితులు తమ భూమిని కాపాడుకునేందుకు అనేక దశలో ఆందోళనలు, అధికారులతో రాయబారాలు చేపట్టిన ప్పటికీ గరుగుబిల్లి మండల రెవెన్యూ అధికారులు రికార్డులను పరిశీలించకుండా తాత్సారం చేశారన్నారు. వీరికి పట్టాలిచ్చి ఉన్నందున వీరి సాగుకు ఉపక్రమించగా, పెత్తందారుల దాడి చేశారన్నారు. దీనికి ప్రధానంగా రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యమేనన్నారు. దళితులపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాలని, దళితులపై పెత్తందారులు పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఈనెల 3న సిపిఎం రాజ్యసభ సభ్యులు పి.మధు శివ్వాంలో పర్యటిస్తారని తెలిపారు. ఈ సమస్యపై జిల్లా వ్యాప్తంగా దళితులను, పేదలను సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.తిరుపతిరావు, వై.మన్మధరావు, వి.ఇందిరా, కె.గంగునాయుడు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు సుబ్బరావమ్మ

రెండు పూటల 'ఉపాధి' వద్దు

ఎంపిడిఒ కార్యాలయాల వద్ద వేతన దారుల ధర్నా

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే పనిని పెట్టుకున్నాయని, అందులో భాగమే ఉపాధికూలీలపై పని భారమని వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు రెడ్డి వేణు, పి.రాము, జి.వెంకటరమణ అన్నారు. ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక సుందరయ్యభవనం నుండి కలెక్టరేట్ వరకూ ర్యాలీ చేపట్టారు. అనంతరం అక్కడ ధర్నా చేసి జాయింట్ కలక్టర్ శోభితకు వినతాపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న ఉపాధి కూలీలు గత మూడు నెలలుగా ఎండలో ఎండి రెండు పూటలా పనిచేస్తే ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క విధంగా సుమారు ఐదు వారాలుగా బిల్లులు బకాయిలు ప్రభుత్వం చెల్లించలేదని అన్నారు. గత ఆరు మాసాలుగా అటు వ్యవసాయ పనులు లేక ఇటు చేసిన ఉపాధి పనులకు కూలి రాక కూలీలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం కలుగజేసుకొని ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రెండు పూటలా పనిచేయడం వల్ల కూలీలు రోజుకు రెండు వైపులా 10 కిలోమీటర్ల వరకు వరకు మండుటెండల్లో నడవాల్సి వస్తుందని, దీనివల్ల కూలీల ఆరోగ్యం ఇప్పటికే దెబ్బ తినే పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. కావున రెండు పూటలా పనిని రద్దుచేసి ఒక్క పూట పనిఇవ్వాలని అలాగే యాంత్రీకరణ పెరగడం వల్ల వ్యవసాయంలో పని దినాలు భారీగా తగ్గినందున 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజు కూలి రూ.400 ఇవ్వాలని, పాత పద్ధతిలాగా మేట్లకు ప్రోత్సాహం రూ.5 ఇవ్వాలని, అలాగే పని చేసే చోట మౌలిక పరిస్థితులైన పారా, పలుగు, తట్ట నిర్వహణకు డబ్బులు వేయాలని, మజ్జిగ ,మంచినీరు కూలీలకు సరఫరా చేయాలని మెడికల్ కిట్లు ఇవ్వాలని, టెంట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య వెంటనే పరిష్కరించకపోతే రాబోయే రోజులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తిన మోహనరావు, రవికుమార్, ఉపాధి కూలీలు జి. సింహాచలం, హెచ్ పెంటయ్య, ఎస్. చంద్ర, జె. శివుడు, కె. బూసన, ఎస్. కోమల, కె. ఆది తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం : ఉపాధి హామీ వేతనదారుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద వేతనదారులు నిరసన తెలిపారు. అనంతరం ఎపిఒకు వినతాపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డి ఈశ్వరరావు, సిహెచ్ కృష్ణ వేతనదారులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో వేతనదారులు బి. నారాయస్వామి, సూర్య నారాయణ, రామారావు, మాలతి,గౌరమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.




కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఉపాధి వేతనదారులు, నాయకులు

కురుపాం : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉపాధి వేతనదారులతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగ నాయుడు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో బిజెపి శాసనసభ పక్ష నేత విష్ణుకుమార్ రాజు ఉపాధిహామీ పని ఎత్తివేయాలని, ఉపాధి పనివల్ల గ్రామీణులు సోమరిపోతులుగా తయారవ్వడం సమంజసం కాదని అన్నారు. విష్ణు కుమార్ రాజు ఉపాధి కూలీలకు క్షమాపణ చెప్పి వెంటనే తమ మాటను వెనక్కి తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం ఎపిఒ పి.బావాజీ, సీనియర్ సహాయకులు కన్నంనాయుడుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, గిరిజన సంఘం నాయకులు ఎం.అడ్డమేశ్వరావు, బి.వెంకటరావు, రమేష్, భాస్క రరావు ,వేతనదరులు పాల్గొన్నారు.

కొమరాడ : జాబ్ కార్డు కలిగిన ఉపాధి కూలీకి 200 రోజుల పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులు రెడ్డి శివుని నాయుడు, సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి డిమాండ్ చేశారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపిడిఒ మల్లికార్జునరావుకు, ఎపిఒ బాలకృష్ణకు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఉపేంద్ర, గులిపల్లి శ్రీరాములునాయుడు, ఎం.శంకర్రావు, కూలీలు ధర్మ, పోలినాయుడు, సింహాచలం, లక్ష్మి, పార్వతి, వెంకటరావు, సుబ్బారావు, సన్యాసిరావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : ఉపాధి కూలీల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఎపిఒ శివరామకృష్ణకు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కోశాధికారి మండంగి రమణ, నాయకులు ఎం.సన్యాసిరావు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో పలువురు వేతనదారులు పాల్గొన్నారు.

జియ్యమ్మవలస : ఉపాధి వేతనదారులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భూతాలు మోహన్ రావు, ఆదివాసీ, గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కూరంగి సీతారాం డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీనివాసరావుకు వారు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాయిల ప్రసాద్, సత్యం తదితరులు పాల్గొన్నారు.



కురుపాం ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఉపాధి వేతనదారులు, నాయకులు

పాఠశాలకు వితరణ

ప్రజాశక్తి - సాలూరు


మెగాఫోన్‌ను అందిస్తున్న పూర్వ విద్యార్థులు

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 1980లో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు రూ.10వేల విలువ చేసే కార్డులెస్ మెగాఫోన్‌ను విరాళంగా అందజేశారు. తాము చదివిన పాఠశాలకు ఏదో ఒక సాయం చేయాలన్న సంకల్పంతో దూర ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థుల సహకారంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్‌కు అందజేశారు. పూర్వవిద్యార్థులు మజ్జి సత్యనారాయణ, గొర్లె నవీన్ కుమార్, బాలి విశ్వేశ్వర రావు సోమవారం అందజేశారు.

అంబులెన్స్ ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

స్థానిక జిల్లా ఆసుపత్రిలో మృతి చెందిన వారి మృతదేహాలను స్వస్థలాలకు తరలించేందుకు అంబులెన్స్ ఏర్పాటు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్‌ను కలిసి వినతిని అందజేశారు. దీనికి స్పందించిన పిఒ తక్షణమే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

బోరు బాగు చేయించారు

ప్రజాశక్తి - పాలకొండ

పట్టణంలో గారమ్మకాలనీలో కొద్దిరోజులు నుంచి బోరు మరమ్మతుకు గురైంది. అయితే దీనిపైన నగర పంచాయతీ అధికారులు, సిబ్బంది పట్టించుకోలేదు. ఎమ్మెల్యే పీంచర్ల పంపిన కార్యక్రమానికి సోమవారం వెళ్లడంతో టిడిపి పట్టణ అధ్యక్షులు గంటా సంతోష్ కుమార్ స్పందించి దగ్గరుండి బోరు బాగు చేయించారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

వెలవెలబోయిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - సీతంపేట

స్థానిక ఐటిడిఎలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అధికారులులేక వెలవెలబోయింది. ప్రతి సోమవారం ఈ పరిష్కార వేదికకు సుమారు 300 వరకు వచ్చే ఈ సోమవారం కేవలం 14 వినతులే వచ్చాయి. కార్యక్రమానికి సీతంపేట ఐటిడిఎ పరిధిలో గల 20 మండలాల నుంచి గిరిజనులు తమ సమస్యల పరిష్కరించుకోవడానికి వస్తారు. ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. అయితే సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏపిఒ ఎ.వి గణేష్, డిడి అన్నదొర ఆధ్వర్యంలో జరిగింది. పలు శాఖల అధికారులు గైర్హాజరై, మరికొన్ని శాఖల అధికారులు ఇంజనీరింగ్, గృహ నిర్మాణ, వెలుగు, ఉపాధిహామీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

ప్రజాశక్తి - సీతానగరం

స్థానిక జెడ్‌పి పాఠశాలలో చదివి సుప్రీంకోర్టు అడ్వకేట్‌గా పనిచేసిన అయ్యగారి నరసింహం (అవహరి) జయంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు అయ్యగారి ఆనంద్ ఆధ్వర్యంలో పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన వారికి నగదు ప్రోత్సాహకాలను అందించారు. ప్రథమ స్థానం సాధించిన మర్రాపు హేమంత్ కుమార్‌కు రూ.2500, ఐంకరు లీలాప్రసన్నకు రూ.1500, తామరాపు హాసినికు రూ.1000 అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఇల్లా ప్రసన్న లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు

నేను బడికి పోతా

ప్రజాశక్తి- సీతానగరం

మండలంలోని నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా ఎంఇఒ 1 జి.సూరిదేముడు, ఎంపిడిఒ ఈశ్వరరావు, ఎఒ ప్రసాద్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఈశ్వరరావు మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు పరిశుభ్రం గా ఉంచి సీజనల్ వ్యాధులు ప్రభాల కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఇఒ2 ఎం.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా రమేష్ బాబు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

గుమ్మలక్ష్మీపురం ఇంచార్జ్ ఎంపిడిఒగా గోర్జీ రమేష్ బాబును ఉన్నతాధికారులు నియమించారు. రమేష్‌బాబు గతంలో ఇక్కడే ఇఒపిఆర్‌డిగా, సీనియర్ సహాయకులుగాను విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన కురుపాం ఎంపిడిఒ కార్యాలయంలో ఇఒపిఆర్‌డిగా విధులు నిర్వహిస్తూ గుమ్మలక్ష్మీపురం మండల పరిషత్ కార్యాలయానికి ఇన్చార్జి ఎంపిడిఒగా వచ్చారు. ఇంతవరకు విధులు నిర్వహించిన ఇన్చార్జి ఎంపిడిఒ జగదీష్ కుమార్ జూన్ 30న పదవీ విరమణ పొందారు. రమేష్ బాబు మాట్లాడుతూ మండల అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని అన్నారు. గతంలో తాను ఇక్కడ పనిచేసిన మేరకు మండలం పై పూర్తి అవగాహన ఉందని చెప్పారు.

గిరిజనులకు నూరుశాతం ఉద్యోగాలు కల్పించాలి

ప్రజాశక్తి- సీతంపేట

గిరిజన నిరుద్యోగ యువతకు శతశాతం ఉద్యోగాలు కల్పించాలని గిరిజన ట్రైబల్ వెల్ఫేర్ రాష్ట్ర నాయకులు రామ్మోహన్ రావు అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో నిరుద్యోగ యువతతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఏజెన్సీలో మెగా డిఎస్‌సిలో జిఒ నెంబర్ స్థానంలో కొత్త ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగ చట్టం చేసి శతశాతం ఉద్యోగావకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు సుందర్ రావు, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.


బిసి రాయ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైద్యులు

ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి- సీతంపేట

సీతంపేట ఏరియా ఆసుపత్రిలో డాక్టర్స్ డేను సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న వైద్య పితామహుడు బీసీ రాయ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కట్ చేసి వైద్యులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తికే రాయ్ వన్నె తెచ్చారని అన్నారు. బీసీ రాయ్ అడుగుజాడల్లో ఆయన స్ఫూర్తితో వైద్యులు ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు జనరల్ సర్జన్ శ్రీనివాసరావు, ఆర్థోపెడిక్ రాజేష్, ఆర్‌ఎంఒ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

పార్వతీపురం మన్యం జిల్లాలో ఐటిఐ చదువుతున్న విద్యార్థులకు పరీక్ష కేంద్రం లేకపోవడం అన్యాయమని వెంటనే పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. రాజు, డి.పండు డిమాండ్ చేశారు. సోమవారం ఐటిఐ విద్యార్థులతో పాత బస్టాండ్ నుండి కాంప్లెక్స్ మీదుగా కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి, కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ నిశాంత్ కుమారుకు విద్యార్థులు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాజు, పండు మాట్లాడుతూ జిల్లాలో ఐటిఐ కళాశాలలలో చదువుతున్న ఐటిఐ విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న సందర్భంలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు వెళ్లి పరీక్షలు రాయవలసి వస్తుందని ఇది చాలా అమానుషమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట, సాలూరు, గుమ్మలక్ష్మీపురం, సీతంపేట ప్రాంతాలలో మూడు ప్రభుత్వ, ఐదు ప్రైవేట్ ఐటిఐ కళాశాలలు ఉన్నాయని, వీటిలో సుమారుగా మూడు వేలమంది విద్యార్థులు ఐటిఐ చదువుతున్నారని తెలిపారు. పరీక్షల సందర్భంలో ఈ విద్యార్థులు రాజాం, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం ప్రాంతాలకు వెళ్లి పరీక్షలు రాసే పరిస్థితి ఏర్పడుతుందని దాని వల్ల విద్యార్థులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ సమస్యను గుర్తించిన ఎస్‌ఎఫ్‌ఐ పార్వతీపురం జిల్లా కేంద్రంలో గల జ్యోతి ఐటిఐ (ప్రైవేట్) కళాశాల యందు సుమారుగా 500 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించేందుకు సరిపడ తరగతి గదులు, 100 కంప్యూటర్లు, ల్యాబులు, తదితర అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని గుర్తించి గతంలో డిఆర్ఒ కేశవ నాయుడుకి వినతి కోరగా డివిఇఒ ద్వారా రాతపూర్వక పూర్తి సమాచారం కోరారని, ఆనాటి నుండి ఈ నాటి వరకు ఎటువంటి స్పందనలేదని వాపోయారు. తమరు విద్యార్థుల సమస్యను గుర్తించి పార్వతీపురం జిల్లా కేంద్రంలో గల జ్యోతి ఐటిఐ (ప్రైవేట్) కళాశాల యందు పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు టి.అఖిల్,జి.సురేష్ అజయ్, వినోద్, రాకేష్, సూర్య పాల్గొన్నారు.


కలెక్టర్‌కు వినతి పత్రాన్నిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ఐటిఐలో ప్రవేశానికి రెండో విడత కౌన్సెలింగ్

ప్రజాశక్తి - సాలూరు

స్థానిక ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశానికి సంబంధించి రెండో విడత కౌన్సెలింగ్ కోసం ఈనెల 24 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రిన్సిపల్ వి.రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఐటిఐలో మిగిలి ఉన్న సీట్ల కోసం ఈనెల 24 వరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 25న ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని చెప్పారు. ఈనెల 27,28 తేదీల్లో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు రవి కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు రాజీనామా

ప్రజాశక్తి -జియ్యమ్మవలస

మండలంలోని శిఖబడి గ్రామానికి చెందిన ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు సింహాచలం తన ఆరోగ్య పరిస్థితులు రీత్యా బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు సోమవారం స్థానిక ఎంపిడి పి.శ్రీనివాసరావు, ఎంపిపి బొంగు సురేష్‌లకు తన రాజీనామా పత్రాన్ని అందజేశారు.

చేయూత డబ్బులు జమ చేయాలి

ప్రజాశక్తి - సీతానగరం

తహశీల్దార్ కార్యాలయం వద్ద మహిళల ధర్నా

మహిళలందరి ఖాతాల్లో జగనన్న చేయూత నాలుగో విడత డబ్బులు మొత్తం రూ. 18,750 వారి ఖాతాల్లో వెంటనే జమ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి లక్ష్మునాయుడు, సిఐటియు నాయకులు గవర వెంకటరమణ డిమాండ్ చేశారు. సోమవారం చేయూత బాధిత మహిళంతా నిరసన తెలిపిన అనంతరం తహసీల్దార్ గారికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేయూత పథకం కింద రూ.18,750 బ్యాంకు ఖాతాల్లో వేసిందని, ఈ ఏడాది చివర్లో మహిళల బ్యాంకు ఖాతాల్లో వేయడానికి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కిన అనంతరం ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్నందున్న, ఆ తర్వాత ఎన్నికల కమిషన్, హైకోర్టు కలుగజేసుకొని చేయూత మహిళలకు బ్యాంకు ఖాతాల్లో రూ.18750 జమ చేయాలని ఆదేశించిన వెంటనే కొద్ది మందికి మాత్రమే జమ చేశారని అన్నారు. మిగిలిన వారికి జమ చేయలేదని తెలిపారు. కొత్త ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని చేయూత లబ్ధిదారులందరికీ వెంటనే బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా బాధిత మహిళలతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో బుడ్డిపేట, చిన బోగిల, బక్కుపేట నుండి బాధిత మహిళలు పాల్గొన్నారు. వీరికి మద్దతుగా మహిళా సంఘం నాయుకులు జి.మాలతి, ఆర్.ఈశ్వరరావు, మండల కార్యదర్శి సిహెచ్, కృష్ణారావు, ఆర్.రమణమూర్తి, బి.అప్పారావు పాల్గొన్నారు.


తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న మహిళలు

మెగా డిఎస్‌సిలో మా పోస్టులు కలపొద్దు

ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుల వినతి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

గత 15 నుండి 20 ఏళ్లగా గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో అరకొర జీతాలతో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నామని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరుతో తమ పోస్టులను మెగా డీఎస్సీలో కలపకుండా చూడాలని గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆయా పాఠశాలల, కళాశాలల ప్రిన్సి పాళ్లకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. తాము గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 2003 నుంచి అరకొర జీతాలతో నెట్టుకొస్తూ గిరిజన విద్యార్థులకు మంచి ఉత్తీర్ణత, ప్రతిభ అవార్డుల కోసం ప్రయత్నాలు చేశామని, రెగ్యులర్ ఉపాధ్యాయులు మాదిరిగానే తాము కూడా అదనపు బాధ్యతలను చేప డుతున్నామని అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీలో తమ ఔట్సోర్సింగ్ పోస్టులను కలపడం దారుణమన్నారు. తమకు ఈపాటికే సిఆర్‌టిలుగా చేసి జీతాలను పెంచాలని కానీ, గత ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లు తమపై వ్యవహరిం చిందని అన్నారు. తమ పోస్టులను డిఎస్‌సిలో కలిపితే తాము తమ పిల్లలతో పాటు ఆత్మహత్యలకు పాల్ప డాల్సి వస్తుందని హెచ్చరించారు. తమ పోస్టులను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రులపై ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం అయినా తమను ఆదుకొని సీఆర్టీలుగా చేసి, తమ కుటుంబాలను పెంచుకునేందుకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎపి గిరిజన గురుకుల బాలికల పాఠశాలలు, కళాశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ప్రిన్సిపాల్‌కు వినతినిస్తున్న ఉపాధ్యాయులు

కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - సాలూరు

జులై 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని టౌన్ సిఐ విహెచ్.వాసు నాయుడు కోరారు. సోమవారం ఉదయం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు అమలులో ఉన్న పాత చట్టాలు ఐపిసి, సిఆర్ పిసి చట్టాలు రద్దయ్యాయని చెప్పారు. వీటి స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా చట్టాలు అమలు లోకి వచ్చాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్‌ఐ కెవి సురేష్ వున్నారు.


సాలూరు: మాట్లాడుతున్న సిఐ వాసునాయుడు

కొమరాడ : భారత రాజ్యాంగంలోని చట్టాలు అనుకూలంగా ఎక్కడి నుంచి కొత్త చట్టాలు అమలవుతాయని ఎస్సై కె.నీలకంఠం అన్నారు. కొత్త చట్టాలపై అవగాహన కల్పించేందుకు స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ పార్టీ నాయకులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి చట్టాల గురించి వివరించారు.

పార్వతీపురం రూరల్ : కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి ఐపీసీ చట్టాలు స్థానంలో కొత్తగా అమల్లోకి తీసుకొచ్చిన చట్టాలపై మండలం ప్రజాప్రతినిధులతో సమావేశమై అవగాహన కల్పించారు. సోమవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్త చట్టాలను గురించి వారికి వివరించారు. భవిష్యత్తులో చట్టాల అనుసరించి కఠినమైన శిక్షలు ఉంటాయి. కనుక ప్రజలకు వీటిపై ఆయా స్థాయిలో గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిఐ రవికుమార్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - కురుపాం

మండలంలో చప్పగొత్తిలి అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ జయ ఆధ్వర్యంలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్ వైజర్ ఎన్.గౌరమ్మ పాల్గొని అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ఏడుగురు పిల్లలను ఆ గ్రామ మండల పరిషత్ పాఠశాల వద్ద జాయినింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిడిపిఒ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రాల్లో గ్రాడ్యుయేషన పూర్తి చేసిన పిల్లలను పాఠశాలలో చేర్పిస్తున్నామన్నారు. అనంతరం మొండెంఖల్ అంగన్వాడి కేంద్రంలో చేతులు పరిశుభ్రత దాని వల్ల వచ్చే వ్యాధులు తీసుకో వలసిన జాగ్రత్తలు గూర్చి గర్భిణులు, బాలింత లకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న పిల్లలు, అంగన్‌వాడీలు

ఎన్నికల ఖర్చు తుది అకౌంట్స్ సమర్పించాలి

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

సాధారణ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీలు వారి ఎన్నికల వ్యయ ఖర్చుకు సంబంధించిన తుది అకౌంట్స్ సమర్పించాలని అరకు పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు గురుకరణ్ సింగ్ తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన అకౌంట్ రీ కన్సలేషన్ మీటింగ్ లో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుకరణ్ సింగ్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించిన జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు వారి రికార్డులను, రిజిస్టర్ లను, అకౌంట్ బుక్‌లను డిఎఎంసికి సమర్పించాలన్నారు. ఈనెల3లోగా ప్రక్రియ పూర్తి కావాలన్నారు. కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులు, రాజకీయ పార్టీలు నిర్వహించిన అకౌంట్స్ వివరాలు అందించాలన్నారు. ఏదైనా సందేహాలు ఉన్నా తమకు దష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జూలై 11లోపు ఎన్నికల కమీషన్‌కు అందరు అభ్యర్థులు, రాజకీయ పార్టీల అకౌంట్స్ వివరాలు పంపించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎక్స్పెండిచర్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా కోపరేటివ్ అధికారి పి.శ్రీరామ్మూర్తి, జిల్లా ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీం అధికారులు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో విఆర్‌ఒ మృతి

ప్రజాశక్తి - కురుపాం

మండలంలోని రస్తాకుంటుబాయి పంచాయతీ క్లస్టర్‌లో పనిచేస్తు గుమ్మ పం చాయతీ ఇన్‌ఛార్జి విఆర్‌ఒగా విధులు నిర్వహిస్తున్న జి. గవరయ్య గుండెపోటుతో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రాత్రి మృతి చెందారు. బంధువులు అందించిన వివరాలు ప్రకారం విధులు ముగించుకొని ఇంటికి వస్తున్న నేపథ్యంలో మార్గమధ్యలో గుండె నొప్పి రావడంతో తను ఒక్కరే ఆస్పత్రికి చేరగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన మృతి పై తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



వేతన బకాయిలు చెల్లించాలని సిఎన్‌ఎఫ్ సిబ్బంది వినతి

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

ఆంధ్ర ప్రదేశ్ సామాజిక ప్రకృతి వ్యవసాయ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు 18 నెలలుగా బకాయి ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ సోమవారం కలెక్టర్‌కు ఎపిసిఎన్‌ఎఫ్ ఫెడరేషన్ యూనియన్ ప్రతినిధులు వినతిని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకు వేతనాలు చెల్లించకుండా వాయిదాలు వేస్తూ యాజమాన్యం మీనమేషాలు లెక్కిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పై స్థాయిలో ఉన్న డిపిఎం సిబ్బందికి ఎన్‌ఎఫ్‌ఎ కేడర్‌లో ఉన్నవారికి ఏ నెల వేతనం ఆ నెల చెల్లిస్తున్నారని, అయితే కింది స్థాయి సిబ్బందికి గౌరవ వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. తమకు వేతనాలందక పోవడంతో కనీస అవసరాలు తీర్చుకోవడానికి, పిల్లల చదువులకు, అనారోగ్య సమస్యలకు డబ్బు లేక ఫీల్డ్‌కు వెళ్లడానికి పెట్రోల్ కొట్టించుకొనే పరిస్థితి లేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కావున తమకు రావాల్సిన 18 నెలల వేతన బకాయిలు తక్షణం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు వై.శ్రీరాములు, ఉపాధ్యక్షులు లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ కార్యదర్శి సురేష్ కుమార్, ప్రకతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

డెంగీపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - బలిజిపేట

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వివిధ గ్రామాల్లో డెంగీ వ్యతిరేక మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి క్రాంతి కిరణ్మయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూలై 1నుంచి ఆగస్టు 31 వరకు డెంగీ వ్యతిరేక మాసోత్సవాలు జరుగుతున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్తులైన ఎఎన్‌ఎం, ఆశా వర్కర్లు ప్రతి ఇంటికీ ఒఆర్‌ఎస్ ప్యాకెట్లను, జింక్ మాత్రలు పంపిణీ చేస్తారని ఆమె తెలిపారు. ఎవరైనా అనారోగ్య బారిన పడినా రోగులకు స్థానికంగా ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు అందుబాటులో ఉండి ప్రాథమిక చికిత్స అందించడంలో ప్రాధాన్యత వహిస్తారని తెలిపారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మలేరియా నివారణ కార్యక్రమంలో భాగంగా ఎవరైనా విరోచనాలు, వాంతులుబారిన పడితే ఒఆర్‌ఎస్, జింక్ ప్యాకెట్లను వినియోగించాలని ఆ సందర్భంలో ఒఆర్‌ఎస్‌ను ఒక లీటర్ నీటిలో కలిపి తాగించాలని సూచించారు. రోజులో ఒక జింక్ మాత్ర ఉపయోగిస్తూ అలాగే 14 రోజులు వేయించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పరిశుభ్రత పనులు చేయించుకుని ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో చిలకలపల్లి సర్పంచ్ అలజంగి సుందర్ రావు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న సిబ్బంది

తాగునీటి సదుపాయం కల్పించాలని నిరసన

ప్రజాశక్తి - కురుపాం

తాగునీటి సదుపాయం లేనటువంటి తోలుము గూడ, తీయాలిగూడ, బుడ్డడుగూడ గిరిజన గ్రామాల్లో బోర్లు తీయించి గిరిజనులకు తాగునీటి సదుపాయం కల్పించి ఆదుకోవాలని గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు అధికారులకు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్డబ్ల్యుఎస్ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద ఆయా గ్రామాల గిరిజనులతో కలిసి ధర్నా చేపట్టి అక్కడ బైఠాయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సమస్యపై కలెక్టర్ గ్రీవెన్స్ కూడా వినతి పత్రం అందించామని, అయినా స్పందన లేదన్నారు. గిరిజనులంటే ప్రభుత్వానికి, అధికారులకు అంత అలుసా అని ప్రశ్నించారు. గెడ్డల్లో, వాగుల్లో నీరు తాగి గిరిజనులు మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి వ్యాధులకు గురై ఆసుపత్రి పాలవుతున్నారని, అయినప్పటికీ అధికారులకు చీమకుట్టినట్టైనా లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే బోర్లు తీయించి తాగునీటి సదుపాయం కల్పించాలని, లేకుంటే జిల్లా కేంద్రంలో రాస్తారోకో ధర్నాలు చేపడతామని అన్నారు. అనంతరం ఎఇ ఆర్.వేణుగో పాల్‌కు వినతి పత్రం అందించారు. ఎఇఒ గిరిజనులతో మాట్లాడుతూ తోలుము గూడకు బోరు మంజూరైందని, 8 రోజుల్లో బోర్ వేయిస్తా మని హామీ ఇచ్చి అంచనా కాపీని నాయకులకు చూపారు. తీయాలిగూడ, బుడ్డడుగూడలో కూడా అంచనాలు వేసి పై అధికారులకు పంపిస్తానని హామీ ఇవ్వడంతో గిరిజనులు ధర్నాను విరమించారు. గిరిజన సంఘం నాయకులు ఎం.అడ్డమేశ్వ రరావు, రమేష్, బి వెంకటరావు, ఈశ్వరరావు, భాస్కర్ రావు గిరిజన గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న గిరిజనులు, నాయకులు

బకాయి వేతనాలు ఇవ్వాలి

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

గుమ్మలక్ష్మీపురం, సాలూరు వైటీసీల్లో పార్వతీపురం ఐటిడిఎ ఏర్పాటు చేసిన గిరిజన గర్భిణుల వసతి గృహంలో సేవలందిస్తున్న సిబ్బందికి గత 18 నెలలుగా ఇవ్వాల్సిన బకాయి వేతనాలు తక్షణమే ఇవ్వాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ కోరారు. ఈమేరకు సోమవారం గర్భిణుల వసతి గృహం సిబ్బందితో కలిసి పార్వతీపురం ఐటిడిఎ పిఒ విష్ణుచరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ 18 నెలలుగా వేతనాలు రాకపోతే కుటుంబాలతో ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ వీలైనంత త్వరగా వేతనాలు చెల్లించడానికి చర్యలు తీసుకుం టామని తెలిపారు. కార్యక్రమ ంలో సిబ్బంది కె.శాంతి సుధా, ఎం.వజ్రం, యు.మహాలక్ష్మి, ఎ.కళా వతి, పి.రమాదేవి, యు.ప్రభావతి, పి.పద్మా వతి, బి.శకుంతల, టి.సోమినాయుడు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - సీతంపేట

మండలంలోని పులిపుట్టి పంచాయతీ రామగిరి క్షేత్రంలో మహావతార అనిమిష భగవాన్ 116 వ జయంతి సందర్భంగా సత్యాస్ ట్రస్ట్ అధ్యక్షులు ఎస్వీ పెంటయ్య ఆధ్వర్యంలో 200 మంది వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతి ఏటా పేదలకు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు ఎస్వీ పెంటయ్య మాస్టారు, ప్రిన్సిపల్ ఎస్.నవీన్ కుమార్, కమిటీ సభ్యులు రాజారావు, రామారావు, ప్రసాద్, శ్యామ్, కృష్ణ ఇతరు పెద్దలు, భారతీయ ఇంటర్నేషనల్ స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు

ప్రభుత్వ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి పార్వతీపురంరూరల్

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ నిరుద్యోగుల కోసం ప్రభుత్వ ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందించారు ఎంతోమంది నిరుద్యోగులు దూర ప్రాంతాలకు వెళ్లి కోచింగ్ తీసుకుంటున్నారని అన్నారు. చాలా మంది దూర ప్రాంతాల్లో ఉన్న కోచింగ్ సెంటర్లలో డబ్బులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. జిల్లా కేంద్రంలో డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తే నిరుద్యోగులకు భరోసా కలిగించేలా ఉంటుందని వివరించారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా ప్రభుత్వ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వినతిని అందజేసిన వారిలో పార్వతీపురం నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు తేళ్ల గౌరీ శంకర్, పట్ల సింగ్ రవికుమార్, మీసాల సురేష్, ఎలగడ రాజకుమార్, జిల్లా నిరుద్యోగ సంఘ అధ్యక్షులు సన్నపు శెట్టి తిరుపతిరావు పాల్గొన్నారు.